శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పాలిటెక్నిక్ కళాశాల విజయోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, మే 2 ప్రభాతవార్త** రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి చర్యలు చేపడతానని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవం జరిగింది. విస్తృతమైన ఉద్యోగవకాశాలను కల్పించిన సాంకేతిక విద్య కమిషనర్ సి.నాగరాణికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్‌కుమార్ ప్రియ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, విద్యుత్ శాఖ ఎడిఇ యం.భానునాయక్, కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, జెడ్పీటీసీ జంపాని రాఘవులు,కళాశాల పాల్గొన్నారు.

## వైభవంగా పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ధ్వజారోహణం







**రాపూరు మే 2 ప్రభాతవార్త** శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు మంగళవారం పెంచలకోనలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం స్వామి వారి మూలమూర్తులకు పట్టువస్త్రాలు సమర్పణ శ్రీవార్లకు ఆంజనేయస్వామికి పూలాంగిసేవ నిర్వహించి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు విశేష అలంకరణ నిర్వహించారు.అనంతరం తిరుచిపై గరుత్మతుని ముద్రించిన వస్త్రాన్ని స్వామి వారి ఉత్సవమూర్తులను ఉంచి ఆలయ ప్రదక్షణ నిర్వహించారు.అనంతరం బ్రహ్మోత్సవాలలో ఎటువంటి విఘ్నాలు లేకుండా జరపడంతోపాటు బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు స్వామి వారి ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి గరుత్మతుని చిత్రపటాన్ని ధ్వజస్తంభంపై ఆరోహణ చేశారు. అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులకు పాలు పెరుగు,నెయ్యి,తేనే,వివిధ రకాలపైన పండ్ల రసాలు ,సుగంధద్రవ్యాలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డి,ఇఒ కె.జనార్ధన్‌రెడి ్డ,పలువురు పాలక మండలి సభ్యులు ప్రధానర్చకులు రామయ్యస్వామి,పెంచలయ్యస్వామి,అర్చకస్వాములు శశిస్వామి,మధుస్వామి,తిన్రాద్‌స్వామి, పలువురు వేదపండితులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## మహాకుంభాభిషేకంలో కంచికామకోటి పీఠాదిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి

## నేడే మహాకుంబాభిషేకం



**బుచ్చి మే 2 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న మహాకుంబాభిషేకం మహోత్సవం నిర్వహించారు. యాగశాల వేదిక పూజ, జపహోమం- మూడవకాలపూజ-పూర్ణాహుతి- జపహోమం-తత్వహోమం- యాగశాల పూజ-నాల్గవకాలపూజ- లఘుపూర్ణాహుతి తదితర పూజాకార ్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలను కంచి కామకోటి పీఠాదిపతులు శ్రీశంకర విజయేంద్రసరస్వతీ స్వామి పాల్గోన్నారు.అనంతరం పెద్దఎత్తున పూజా భక్తులు స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. మహాకుంభాభిషేకం ఉభయకర్తలుగా రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,కొలన్‌రాజారెడ్డి,పూజితమ్మ దంపతులు వ్యవహారించారు.ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు,పాలక మండలి సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. 3 వ తేది ఉదయం 6 గంటల నుండి 7.30 నిమిషాలలోపు కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలియజేశారు.

## కావలిని దడపుట్టిస్తున్న వరుస చోరీలు



**కావలి, మే 2 ప్రభాతవార్త** కావలిపై దొంగలు కన్నేసారు. కావలి పట్టణ బృందావనం హౌసింగ్ కాలనీలో జరిగిన భారీ చోరీ ఉదంతం కావలి మరువకముందే మూడు అంగళ్లలో జరిగిన చోరీలు తీవ్ర సంచలనం సృష్టించాయి. మరోసారి కావలి ఉలిక్కిపడినట్లయింది.కావలి పట్టణ జాతీయ రహదారిపై వున్న 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌కు కూతవేటులో ట్రంకురోడ్డులో మూడు షాపుల తాళాలు దొంగలు పగులగొట్టి పోలీసులకు మళ్లీ సవాళ్లు విసిరారు. రౌండ్‌దిక్లాక్ జనసంచారం కల్గిన ట్రంకురోడ్డులోని మూడు షాపుల తాళాలు పగులగొట్టి దొంగలు చొరబడి నగదును పట్టుకెళ్లారు. ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. షాపు యజమానులు రోజు మాదిరిగానే అంగళ్ళ దగ్గరకు రావడం తాళాలు పగులగొట్టి వుండటంతో ఖంగుతిన్నారు. వరుసగా వున్న మూడు అంగళ్ళ తాళాలు పగులగొట్టడంతో వ్యాపారస్తులు భయకంపితులయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక రాజస్థాన్ టీస్టాల్‌కు ఎదురుగా ట్రంకురోడ్డుపై వరుసగా అంగళ్లు వున్నాయి. ఈ అంగళ్ల సముదాయంలోని చెన్నా పుల్లయ్య చిల్లర కొట్టు, వెంకట శివలక్ష్మి ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల షాపు, శ్రీనివాస బుక్‌స్టాల్ షాపుల తాళాల్ని దొంగలు పగులగొట్టి అంగళ్లలోకి చొరబడ్డారు. ఒక షాపులో 20 వేల రూపాయల నగదు, ఇంకొక షాపులో పది వేల రూపాయల నగదు చోరీ జరిగినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు.బుక్‌షాపు తాళాలు పగులగొట్టి తలుపులు రాకపోవడంతో ఆ షాపులో చోరీ తప్పింది. చోరీ జరిగిన షాపుల దగ్గరకు పోలీసులు వచ్చి పరిశీలించారు. జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అయితే చోరీ సంఘటనలో ఏ మేరకు నగదు, వస్తువులు దొంగలు పట్టుకెళ్లారో అనేదానికన్నా పట్టణ నడిబొడ్డున రేయింబవళ్ళు జనసంచారం, వాహనాల రాకపోకలు కల్గిన ట్రంకురోడ్డులో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కి అతిసమీపంలో మూడు అంగళ్లలో దొంగలు తాళాలు పగులగొట్టారన్న వార్త తీవ్ర చర్చనీయాంశమైంది. చోరీ జరిగిన షాపుల వద్ద నిలబడితే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ కళ్లకు కనపడుతుంది. కావలి పట్టణంలో పోలీస్ నిఘా కొరవడిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టర్, నలుగురు ఎస్ఐలు, తగినంత పోలీస్ సిబ్బంది ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. కావలి పట్టణంలో బృందావనంలో జరిగిన భారీ చోరీ మిస్టరీ వీడకముందే ఈ వరుస దొంగతనాలపై వ్యాపారస్తులు తల్లడిల్లిపోతున్నారు. నెల్లూరు జిల్లాకు కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి కావలి పోలీస్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## 8నుండి వేసవిక్రీడా శిక్షణా శిబిరాలు

**నెల్లూరు,మే2 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర క్రీడాప్రాదికారసంస్థ ఆదేశాల మేరకు ఈనెల 8నుండి వచ్చేనెల 10 వరకు జిల్లా వ్యాప్తంగా 27 క్రీడాంశాల్లో వేసవి క్రీడా శిక్షణా తరగతులను నిర్వహించనున్నామని జిల్లా క్రీడాప్రాధికారసంస్థ చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా సీనియర్ పిఈటీలు, సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో 53 కేంద్రాల్లో 69 కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, బాడి ్మంటన్, బాల్‌బాడ్మింటన్, క్యారమ్స్, ఫెన్సింగ్, క్రికెట్, బాక్సింగ్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, పెన్‌కాసలైట్, రోప్‌సి ్కప్పింగ్, సెపక్‌తక్రా, యోగా, స్విమ్మింగ్,సాఫ్ట్‌బాల్, టెన్నీస్, టేబుల్‌టెన్నీస్, త్రోబాల్, తైక్వాండో, వాలీబాల్, వెయిట్ లిఫ్ ్టంగ్, రెస్లింగ్ తదితర క్రీడల్లో 8నుండి 16 సంవత్సరాల వయస్సు ఉన్న వారిని చేర్చుకోవటం జరుగుతుందని, శిక్షణ ముగిసిన అనంతరం ఈ శిబిరాల్లో క్రీడాకారులకు ప్రశంసా పత్రాలను అందించటం జరుగతుందున్నారు. అలాగే క్రీడాకారుల్లోని ప్రావీణ్యతను బట్టి రానున్న రోజుల్లో జిల్లా క్రీడాప్రాదికారసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడాపోటీల్లో పాల్గొనే జిల్లాస్థాయి జట్లులో వీరికి అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పొదలకూరు మే 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా ప్రభుత్వ పాలన జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కున్నారు.పొదలకూరు మండలం గురవాయపాళెం గ్రామంలో మంగళవారం సాయింత్రం ఆయన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేశామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.వీటి ద్వారా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కున్నారు.అత్యంత పారదర్శకంగా పెన్షన్లు,నిత్యవసర సరుకులను ఇండ్ల వద్దకే పంపీణి చేస్తున్నామని తెలిపారు.గడగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వార్డు స్థాయి సభ్యుల నుండి రాష్ట్ర మంత్రి వరకు స్థానిక సంస్థలలో వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులను బాగస్వామ్యం చేసి సంవత్సర కాలం నుండి ఈకార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు.నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజులలో గ్రామాల అభివృద్ధి కుటుంబాల సంక్షేమం కోసం మరింత పాటుపడతామని చెప్పారు.ఈకార్యక్రమానికి ముందు 84 లక్షల రూపాయాల వ్యయంతో నేర్మించిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు.ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు,వైసిపి నాయకులు పాల్గోన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో జిల్లాను ముందంజలో నిలపాలి



**నెల్లూరు అర్బన్,మే2,ప్రభాతవార్త** ఉపాధి హామీ పనుల్లో జిల్లాను ముందంజలో నిలపడానికి డ్వామా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ కోరారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరును కలెక్టర్ ద్వామా ప్రాజెక్టుడైరెక్టర్ వెంకట్రావు,అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల,ఏపీడీలతో కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం సమీక్ష చేశారు.ఈ సమీక్షలో కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా మంచి ఫలితాలు సాధించడానికి అందరూ సమిష్టిగా పనిచేసి లక్ష్యాలు సాధించాలన్నారు. ఉపాధి హామీపనులుకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని,పని దినాలు పెరగడంతో పాటు సరాసరి దినసరి వేతనం పెరగాలన్నారు.కిందస్థాయిలో సిబ్బంది పనిచేస్తున్నారో లేదో పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఉపాధిహామీ పనులలో ఇరిగేషన్‌కు సంబంధించి ఫీల్డ్ చానల్స్‌లకు,మోాయిజర్ కన్జర్వేషన్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఉధ్యానవనమొక్కలు,పండ్ల మొక్కలు వేయాలని,నాటిన మొక్కలన్నీ బతికే విధంగా చూడాలన్నారు.15రోజులకు ఒకసారి సమీక్ష చేస్తామని పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులకు తెలిపారు.

**మత్స్యశాఖ,ఉధ్యానవన శాఖలపై సమీక్షా**

సువిశాల తీరప్రాంతం,సారవంతమైన భూములు సౌలభ్యం నేపథ్యంల సాంప్రదాయేతర పంటలవైపు రైతులను ప్రోత్సహించవలసిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని ఛాంబర్‌లో మత్స్యశాఖ, ఉద్యానవన శాఖలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలోని మత్స్యకారులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు సమయానుకూలంగా వారికి అందిస్తూవారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మత్స్యకార భరోసా లబ్ధిదారులు గురించి వివరించారు.మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అమలు తీరుతెన్నులను విచారిస్తూ సాగు విస్తీర్ణం పెరగాలన్నారు.అదేవిధంగా జిల్లాలోని తీం ప్రాంతంలో సారవంతమైన భూములున్నందున వైవిధ్యమైన పంటల సాగు వైపు రైతులు ఆకర్షితులయ్యే విధంగా ఉధ్యానవన శాఖాధికారులు కృషి చేయాలన్నారు.అరటిసాగు,కూరగాయల సాగు వంటి పంటలు వేస్తేరైతులకు తక్షణ ఆదాయం లభిస్తుందన్నారు. గ్రామాల్లో ఔత్సాహిక రైతులను గుర్తించి ప్రోత్సహిస్తే వారిని చూసి మరింతమంది రైతులు ఉద్యానవన పంటలసాగువైపు వచ్చే అవకాశం ఉందన్నారు.ఇందుకోసం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే సాధ్యమవుతుందన్నారు. మార్కెటింగ్ చేయుటకు మంచి అనుకూలతలున్న నేపథ్యంలో తప్పనిసరిగా రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు.సాంప్రదాయ రైతులను ఉధ్యానవన పంటలసాగువైపు పెద్దస్థాయిలో మార్చినప్పుడే ఉధ్యానశాఖ లక్ష్యం నెరవేరుతుందన్నారు. పెద్దస్థాయిలో ఉద్యానపంటలు పండించడం,ఆదే సమయంలో సాగు ఖర్చు గణనీయంగా తగ్గించటం వంటి విషయాలలో రైతులకు అవగాహన కలిగించాలన్నారు.ప్రజల జీవన విధానంలో గణనీయమైన మారు ్పలు వస్తున్నాయని, ఆరోగ్యవంతమైన ఆహారం వైపు మొగ్గు చూపుతున్నందున, రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవనశాఖాదికారి సుబ్బారెడ్డి,ఎపియం ఐపిపిడి శ్రీ నివాసులు,మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రాక కోసం హెలిప్యాడ్ స్థల పరిశీలన చేసిన జెసి



**కావలి, మే 2 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 12వ తేది కావలికి వస్తారన్న సమాచారంతో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి డిఎస్పీ వెంకట రమణలు కావలి పట్టణంలో హెలిప్యాడ్ స్థల పరిశీలన చేశారు. కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో హెలికాప్టర్ దిగేందుకు అనువుగా వుందన్న అభిప్రాయానికి జెసి వచ్చారు. అలాగే ఉదయగిరి రోడ్డులోని మున్సిపల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో సియం మీటింగ్‌కు సిద్దం చేశారు. జవహర్ భారతి కళాశాలలో వాహనాల పార్కింగ్‌కు చూశారు.

హెలికాప్టర్ దిగేందుకు, సియం మీటింగ్ సభా స్థలి, వాహనాల పార్కింగ్ స్థలాలపై జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, డిఎస్పీ వెంకట రమణలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసరావు, టౌన్ సిఐ శ్రీనివాసులు, వైసిపి నేత, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, వైసిపి నేతలు కనపర్తి రాజశేఖర్, వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కుందుర్తి కామయ్య, మండలి కృష్ణారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షానికి అకాలవర్షానికి తేడా తెలియని మంత్రి




**నెల్లూరు మే, ప్రభాతవార్త-వైద్యం** వర్షానికి అకాలవర్షానికి తేడా తెలియని కాకాణి.గోవర్ధన్‌రెడ్డి మంత్రిగా ఉండడం మనకు పట్టిన ఖర్మమని, ఇలాంటి వాళ్ళు ఈ రాష్ట్రానికి మంత్రులుగా ఉండబట్టే నేడు రాష్ట్రం రూ.10లక్షల కోట్లు అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 23 నుంచి అకాల వర్షంతో రాష్ట్రంలో పలుచోట్ల 17 నుంచి 19 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు అయ్యిందన్నారు. 4లక్షల ఎకరాలలోని వరి, ఉద్యాన పంటల రైతులు వర్షంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. దెబ్బతిన్న భూములను పరిశీలించేందుకు మంత్రులు, అధికారులు కలిసి కనీసం సమీక్షా సమావేశాలు కూడా నిర్వహించడంలేదని మండిపడ్డారు. రైతులు నష్టపోయారని వాస్తవాలను తెలియచేస్తే వారిపై కాకాణి నోరుపారేసుకుంటున్నాడని, వర్షానికి అకాలవర్షానికి తేడా తెలియని ఇలాంటి మంత్రికి పీహెచ్‌డీ ఎలా ఇచ్చారో అర్థం కావడంలేదని ఎద్దేవా చేశారు. రైతులు తీవ్రంగా నష్టపోయి బాధల్లో ఉంటే కనీసం నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు ఆ ప్రాంతాల్లో దిక్కులేకుండా పోయిందని మంత్రులు కాని, ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తోందని సోమిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ వర్షాలతో రాష్ట్రంలో కృష్ణ, ప్రకాశం, గోదావరి, నల్గొండ, కోనసీమలే కాక పలు జిల్లాల్లో అకాలవర్షంతో రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయారన్నారు. రైతులు సర్వనాశనం అయిపోతూంటే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన దాఖలాలు కూడా లేవని తీవ్రస్థాయిలో చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. అగ్రికల్చర్, సిరికల్చర్, మైక్రో ఇరిగేషన్, ఇరిగేషన్ లాంటి అనేక శాఖలను నిర్వీర్యం చేసి మూతపడే వరకు జగన్ తీసుకొచ్చాడన్నారు. రెవెన్యూ శాఖలో వైసీపీ ఎమ్మెల్యేలు ఏమి చెపితే అది జరుగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా రికార్డులను తారుమారు చేస్తున్నారని సోమిరెడ్డి ఆరోపించారు. రాష్ట్ర పరిపాలన చాలా గోరాతిగోరంగా తయారైందన్నారు. టీడీపీ హయాంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ నామ్స్ ప్రకారం వారం రోజులు రాత్రింబవళ్ళు మంత్రులు, అధికారయంత్రాంగం అక్కడే ఉండి వారంలోపే నష్టపరిహారాన్ని అంచనా వేసి వరి, మెక్కజొన్నకు ఎకరాకి రూ.20వేలు, మిరప, అరటి, కొబ్బరి, మామిడికి రూ.50వేలు అందచేసిన ఘనత మా ప్రభుత్వానిదేనన్నారు. తమ హయాంలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఇన్‌పుట్ సబ్సిడీలో కేంద్ర ప్రభుత్వం నేచురల్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నామ్స్ ఫిక్స్ చేసిన డబ్బు కంటే ఎక్కువ నష్టపరిహారాన్ని అందించామని ఆయన వెల్లడించారు.మీరు ఎన్‌డిఆర్‌ఎఫ్ శాఖనే మీ ప్రభుత్వం మూసేసిందన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతులకు ఎంత నష్టపరిహారం ఇచ్చారో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కోటి 66లక్షలు ధాన్యం కోనుగోలు చేస్తే మీరు కనీసం 60లక్షల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. మొన్న ముత్తుకూరులో గడప గడపకు కార్యక్రమంలో ఒక మహిళ మంత్రి గోవర్ధన్‌రెడ్డిని ప్రశ్నించిందని ఆయన ఆమె మీదకు పోలీసులను పంపించాడని, ఆమెను కొట్టడంతో పోలీసులపై ఆగ్రామస్థులు తిరగబడడంతో పోలీసులు పలాయనం చిత్తగించారన్నారు. మంత్రిపై విమర్శలు చేస్తే పోలీసులు రంగప్రవేశం చేయడం దేశంలోనే ఎక్కడా ఇప్పటి వరకు చూడలేదని ఆయన తెలిపారు. కాకాణి.గోవర్ధన్‌రెడ్డి నువ్వు పోలీసులు, వాలంటీర్లు, పోలీసులు లేకుందడా గడప గడపకి, నీ నాయకుడు జగన్ పరదాలు, పోలీసులు లేకుండా దమ్ముంటే బయట తిరగాలని అప్పుడు మీ సత్తా ఏమిటో తెలుస్తుందన్నారు.

## త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయండి



**చేజర్ల, మే2ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన వేగవంతంగా పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఎస్ఇ పి.అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన చేజర్ల మండలంలోని ఏటూరు, వావిలేరు గ్రామాల్లో జరుగుతున్న పలు పనులను పరిశీలించారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా నూతక్కివారి కండ్రికలోని పాఠశాలకు మంజూరైన తరగతి గదుల నిర్మాణాలు ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. పాఠశాల భవనానికి స్థలం లేనందున నిర్మాణాలు ప్రారంభించలేదని పంచాయతీ సిబ్బంది తెలిపారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యకు పరిష్కార మార్గం చూపాలని కోరారు. వావిలేరులో జరుగుతున్న అదనపు తరగతి గది నిర్మాణాన్ని పరిశీలించారు. ఏటూరు, వావిలేరులోని సచివాలయం , రైతుభరోసాకేంద్రం , హెల్త్ సెంటర్ నిర్మాణాలను పరిశీలించారు. ఆయా సచివాలయాల్లోని రికార్డులను పరిశీలించారు. సంక్షేమ పథకాలు , సిబ్బంది హాజరును పరిశీలించారు. స్పందన, గ్రీవెన్స్‌లలో అందిన అర్జీలు , వాటిని ఏమేరకు పరిష్కరించారు అన్నవిషయాలను కూడా పరిశీలించారు. వాలంటీర్ల హాజరు , సిబ్బంది హాజరును సచివాలయంలోని వివిధ రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ జయరామిరెడ్డి, సచివాలయ ఇంజనీర్‌లు పొంగూరు హరీష్, ఎస్.కె.మస్తాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెనుశిల లక్ష్మీనరసింహస్వామి శేషవాహన సేవ



**రాపూరు మే 2 ప్రభాతవార్త** ప్రముఖపుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీపెంచల లక్ష్మీ నరసింహస్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు అయిన మంగళవారం రాత్రి స్వామి వారికి శేషవాహనసేవను నిర్వహించారు. ఇందులో భాగంగా సాయింత్రం స్వామి అమ్మవార్లను తిరుచిపై ఉంచి ఉత్సవం నిర్వహించి స్వామి వారి సహస్రదీపాలంకరణ మండపంలో ఉంచి 1008 దీపాల మద్య స్వామి వారికి సహస్ర దీపాలంకరణ నిర్వహించి వేదపారాయణంతో ఊంజల సేవను నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన భరతనాట్యకార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.రాత్రికి స్వామి వారికి ఇష్టమైన శేషవాహనంపైన ఉంచి మంగళవాయిద్యాలు భాజాభజంత్రీల మద్య భక్తుల గోవింద నామస్మరణతో శేషవాహనసేవను మాడవీధులలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డి,ఇఒ జనార్దన్‌రెడ్డి,పాలక మండలి సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## ఘనంగా పాతపాటి జన్మదిన వేడుకలు



**అనంతసాగరం, మే2ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని వరికుంటపాడు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధుసూధన్‌రెడ్డి జన్మదినవేడుకలు మంగళవారం సోమశిలలో టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోమశిల బస్టాండు సెంటర్‌లో పాతపాటి జన్మదిన కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో టిడిపిముస్లిం మైనార్టీ నాయకులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ఏసీలు ఏర్పాటు



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రభుత్వాసుపత్రిలో నల్లపరెడ్డి శ్రీనివసులురెడ్డి చారటబుల్ ట్రస్టు ద్వారా 1.50 లక్షల వ్యయంతో మహిళా వార్డులో ఏర్పాటు చేసిన 3 ఏసీలను మంగళవారం ఆయన ప్రారంబించారు. ఇటీవల ఆస్పత్రిని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసిన నేపథ్యంలో మహిళా వార్డులో కాన్పు అయిన మహిళలు ఎండ వేడిమితో ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆయన స్వయంగా పరిశీలించి అప్పటికప్పుడు వెంటనే ట్రస్టు ద్వారా 3 ఏసీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం వాటిని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎస్. నరసింహులురెడ్డి, మండల ప్రచార విభాగం అధ్యక్షులు అనూప్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు టి. భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, పార్టీ నేతలు అమర్, సురేష్, మస్తాన్, సుబ్బారెడ్డి, మునెయ్య, శివకుమార్‌రెడ్డి, సాయి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టరన విజేత, ఆస్పత్రి వైద్యులు ఉన్నారు.

## ఎస్సీలకు జగన్, కావలి ఎమ్మెల్యేలు ఒరగబెట్టిందేమి లేదు




**కావలి, మే 2 ప్రభాతవార్త** ఎస్సీలకు ముఖ్యమంత్రి జగన్, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ఒరగబెట్టిందేమి లేదని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. దగదర్తి మండలం దుండిగం గ్రామానికి చెందిన ఉసురుపాటి మోహన్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మాలేపాటి మంగళవారం వైద్యశాలకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి వైఎస్ఆర్ బీమాని త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ పాలనలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు చంద్రన్న బీమా వెంటనే అందజేసి ఆదుకోవడం జరిగేదన్నారు. వైసిపి పాలనలో అటువంటి పరిస్థితులు లేవని ధ్వజమెత్తారు. మాలేపాటి వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, సురేంద్ర, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరులో శ్రీనివాసులు మృతదేహానికి నివాళులర్పించిన మాలేపాటి



కావలి, మే 2 ప్రభాతవార్త కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో నివసిస్తున్న ఒంగోలు శ్రీనివాసులు అకాల మరణం చెందారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో మంగళవారం మృతుడి నివాసానికి వెళ్లారు. మృతదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. మాలేపాటితో పాటు టిడిపి నేతలు బొట్లగుంట శ్రీహరినాయుడు, సింగమనేని హరిబాబు, చిట్టాబత్తిన మాల్యాద్రి, ఒంగోలు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ భీమా అందజేత



**బుచ్చి మే 2 ప్రభాతవార్త:** మండలంలోని రేబాల గ్రామానికి చెందిన చింతల శ్రీహరి ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందాడు. దీంతో ప్రభుత్వం అందజేసిన వైఎస్ భీమా పథకం కింద తక్షణ సహాయం నిమిత్తం తొలి విడతగా మృతిని బార్య అయిన భవానీకి ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, గ్రామసర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ పది వేలు నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ హరి ప్రసాద్‌రెడ్డి, మస్తానయ్య, శ్రీదర్, వనం బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాలు తనిఖీ చేసిన ఎంపిడిఒ



**ఉదయగిరి మే 2 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఉదయగిరి బిట్-3 సచివాలయాన్ని ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ ఆఖస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడి సిబ్బంది వాలింటరీల బయోమెట్రిక్ హాజర్‌ను పరిశీలించిన ఆయన సచివాలయ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ద్వారా ప్రజలకోసం నిర్వహిస్తున్న ఏ సర్వే అయినా వందశాతం పూర్తి చేసి పెండింగ్‌లలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది చేయాలని అన్నారు. ఎవ్వరైనా ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తే పై అధికారుల సూచనల మేరకు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జగనన్న హౌసింగ్‌కి సంబంధించిన లిస్టులో వాలింటర్లకు ఇచ్చిన లబ్దిదారులను ఇళ్ళు త్వరగా పూర్తి చేసే విధంగాకృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఖాదర్ ఖరిముల్లా, మండల కో ఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్, సచివాలయ సిబ్బంది వాలింటరీలు పాల్గోన్నారు.

## కలెక్టర్ గారూ! మా పొలం మాకు అప్పగించి ఆదుకోండి




**కావలి, మే 2 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ మా పొలం వివాదాన్ని పరిష్కరించి అప్పగించి ఆదుకోవాలని వృద్దురాలు కోటమ్మ వేడుకుంటోంది. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధిత వృద్ధురాలు కోటమ్మ జరిగిన అన్యాయాన్ని తెలియజేసింది. జిల్లాకు వచ్చిన కొత్త కలెక్టరే ఈ వృద్దురాలిని ఆదుకొని రక్షించాలని కోరారు. కావలి మండలం పెద్దారం గ్రామంలో 40 ఏళ్లుగా భూమిని సాగు చేసుకుంటున్నామన్నారు. తాము సాగుచేసుకుంటున్న మెట్ట భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు అధికార పలుకుబడితో ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. తమ భూమిలోకి దిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారన్నారు. తమ పూర్వీకుల నుంచి ఇక్కడే నివాసం వుంటున్నామన్నారు. సెంటు భూమి లేదన్నారు. గత 40 ఏళ్లుగా సర్వే నెం.841/1లో తాను, ఇద్దరు కుమారులు తలా రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిలో చెట్ల కంపను కొట్టేసుకొని జీవిస్తున్నామన్నారు. మొదట మినుము పంట వేసుకున్నామన్నారు. పశువులు జొరబడి పంట దెబ్బతినిందన్నారు. 2014లో జామాయిల్ పంట సాగు చేస్తున్నామన్నారు. పంచాయతీకి శిస్తు కూడా కట్టామన్నారు. జామాయిల్ కర్ర చేతికొచ్చి కట్ చేస్తుండగా ఈ గ్రామానికి చెందిన బొబ్బల కొండయ్య, ఆయన భార్య అనసూయమ్మ, వారి కుటుంబ సభ్యులు పొలంలోకి జొరబడ్డారన్నారు. జామాయిల్ కర్ర కట్ చేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. ఈ దౌర్జన్యంపై కావలి తహశీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. జిల్లా కలెక్టర్‌కు అర్జీ కూడా ఇచ్చామన్నారు. తమ పొలం కోసం పోరాడుతూనే వున్నామని తెలిపారు. సోమవారం కావలి రెవెన్యూ సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా తాము సాగుచేసుకుంటున్న భూమిని బొబ్బలి కొండయ్య వాళ్లకు కొలతలు వేసి ఏకపక్షంగా అప్పజెప్పేందుకు వచ్చారన్నారు. ఈ విషయం తెలుసుకొని తాము సర్వేయర్‌ని నిలదీసి తమ గోడును వినిపించుకున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే చేశామంటూ వెళ్లిపోయాడన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తమ సాగుబడిలో వున్న భూమిని తామే చేసుకునేలా ఆదుకోవాలన్నారు. బొబ్బలి కొండయ్య కుటుంబ సభ్యుల నుంచి ప్రాణరక్షణ కల్పించాలని వృద్ద మహిళ కోటమ్మ వేడుకున్నారు. ఈ సమావేశంలో కాపు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల సేవలు అమోఘం



**వరికుంటపాటడు, మే2, ప్రభాతవార్త:** సామాన్య ప్రజలతోపాటు ఆకలి తీర్చే రైతన్నలకోసం కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ట్రస్టుద్వారా సేవలందుకున్న ప్రజానీకం హర్షంవ్యక్తంచేస్తున్నారు. మంగళవారం మండలంలోని తోటలచెరువుపల్లి గ్రామంలో రైతులకు పవర్‌స్ప్రేయర్‌లను కాకర్లట్రస్ట్ అందజేసింది. అలాగే సామాన్యుల ఆరోగ్యరక్షణకోసం ఏర్పాటుచేసిన సంజీవిని ఆరోగ్యరథం వద్ద 200మందికిపైగ ప్రజలు వ్యాదినిర్ధారణ పరీక్షలు చేయించుకోవడంతోపాటు వైద్యుల సలహాలు పాటిస్తు అవసరమైన మందులను ఉచితంగ తీసుకున్నారు. ఈసందర్భంగ గ్రామస్తులు కాకర్ల సురేష్ చేస్తున్న సేవలపైసంతృప్తిని వ్యక్తంచేశారు. ఈట్రస్ట్ సేవలు మరింతమందికి అందేల చూడాలని కాకర్లను గ్రామస్తులు కోరుచున్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నవీన్, హరీష్, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు సుంకే పెదమాలకొండయ్య, సుంకే నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను వేగవంతం చేయండి



**చేజర్ల, మే2ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ట్రైనీ సబ్‌కలెక్టర్ ఎ.మహేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఏటూరులో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సూచించిన సమయంలోగా సర్వే కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. సర్వే చేసే ముందుగా ఆ ప్రక్రియకు కావాల్సిన దస్త్రాలను సిద్ధం చేసుకోవాలని రైతులకు తెలియజేయాలన్నారు. భూమి హద్దులు , కొలతలను సక్రమంగా గుర్తించడంతోపాటు అనుకున్న సమయానికి లక్ష్యం పూర్తయ్యేలా రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు . రైతుల పొలాలకు సంబంధించి హద్దుల ఏర్పాటు లో వివాదాలు లేకుండా చూడాలన్నారు . ముందుగా రైతులకు సమాచారం ఇచ్చిన అనంతరమే సర్వే పూర్తి చేయాలన్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు సకాలంలో పనులు పూర్తిచేసి రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా పనులు చేయాలని ఆయన పేర్కొన్నారు. సర్వేకు సంబంధించి పలు సూచనలను చేశారు.

## 500 మంది పేదలకు అన్నదానం



**కావలి, మే 2 ప్రభాతవార్త:** కావలి సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలైన 500 మందికి మంగళవారం భోజనం ప్యాకెట్లు అందజేశారు. కావలి పట్టణ కచ్చేరిమిట్ట నివాసి స్వర్గీయ శిఖరం శ్రీనివాస వరప్రసాదరావు 2వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సతీమణి సుజాత, కుమారులు ఆహార పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా డాక్టర్ బెజవాడ రవికుమార్ పాల్గొని మాట్లాడారు. వరప్రసాదరావు జ్ఞాపకార్ధకంగా 500 మంది నిరుపేదలకు భోజన ప్యాకెట్లు, స్వీట్స్, అరటిపండ్లు వితరణ చేయడం ఎంతైనా అభినందనీయమని తెలిపారు. దాతలు శిఖరం సుజాత, వారి కుమారులకు ధన్యవాదాలు తెలిపారు. కావలి పట్టణ పరిసర ప్రాంతాలైన బుడమగుంట గిరిజన కాలనీ, శివరామసుబ్బయ్య కాలనీ, పెంకుల ఫ్యాక్టరీ చెరువుకట్ట సంఘం, కాలేరిగుంట, ముసునూరు వినాయక కాలనీలలోని నిరుపేదలకు, పట్టణంలోని యాచకులకు భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం.అజిత్‌బాబు, సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఎన్.రమ్య, షేక్ సమీరా, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన ఆణిముత్యం



**వరికుంటపాడు, మే2, ప్రభాతవార్త:** మండలంలోని తోటలచెరువుపల్లి గ్రామానికిచెందిన పిడుగు లావణ్య ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షాఫలితాలలో హెచ్.ఇ.సిగ్రూపునందు ప్రభుత్వ కళాశాలలో చదివి 414 మార్కులు సాధించి మెట్టలో మెరిసింది. సామాన్య కుటుంబంనుండి వచ్చి ప్రభుత్వ కాళాశాలలో చదువ ుకుంటు అత్యదిక మార్కులు సాధించడంపట్ల కళాశాల ప్రిన్సిపల్, భోదనాసిబ్బంది ఆమెను అభినందించారు. ఈవిద్యార్థిని తల్లి, దండ్రులు పిడుగు బాలచంద్ర, ఆదిలక్ష్మి రైతువారి పనులుచేసుకుంటు జీవనం సాగిస్తుండగ వారికుమార్తె అత్యుత్తమ ఫలితాలు సాదించడంపట్ల గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తంచేస్తున్నారు.

# పచ్చనిపైరుని ద్వంసం చేశారు



**జలదంకి, మే2, ప్రభాతవార్త:** తనసాగులోవున్న పచ్చనిపైరును అర్ధరాత్రివేళ కాయా, పిందెతోసాహా ద్వంసంచేసి తమనోటికాడ కూడాతీశారని జలదంకికి చెందిన పల్లాను దొరసానమ్మ ఆవేదనవ్యక్తంచేసింది. స్తానికంగా నివాసముంటున్న భాదితురాలు జలదంకికే చెందిన కోర్సిపాటి వెంకటరమణారెడ్డికి చెందిన పొలాన్ని కౌలుకు చేసుకొని జీవనంసాగిస్తుంది. ఆపొలానికి సంబందించి వెంకటరమణారెడ్డికి న్యాయస్తానం పరిమినెంట్ ఇంజక్షన్ ఆర్డర్‌తో పాటు డిక్రీకూడా పొందివున్నాడు. అయితేకాలేషా వారి సోదరులు ముగ్గురు గతరెండు రోజులక్రితం అక్రమంగ పైరును నాశనంచేసి తమను గోడుమనిపించారని వాపోయింది. అదేమని అడిగితే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోమని తూలనాడారని విచారం వ్యక్తంచేసింది. దీనిపై జలదంకి పోలీసులకు ఫిర్యాదు చేశామని విచారించి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తిచేసింది.

# లోకాస్ యాప్‌పైన అవగాహన




**సీతారామపురం మే 2 ప్రభాతవార్త:** సీతారామ పురం మండలంలోని వెలుగు కార్యలయంలో లోకాస్‌యాప్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం నాలుగురోజులు పాటు జరగనుం ది. ప్రధానం ఈ లోకాస్ యాప్‌కు సంబందించి భాం ̆త దేశంలో ఉన్న వివిధ రాష్ట్రాలన్నింటికి సంబం ధించిన డేటాను పొదుపు సంఘాలకు సంబంధించిన ఒకే రకమైనటువంటి యాప్ ద్వారా అన్ని రాష్ట్రాలకు సంబందించి ఈలోకస్‌యాప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పొదుపు సంఘ సభ్యులకు అందచేయాలన్న ఉద్దేశంతో ఈ యాప్‌ను నిర్వహించినట్లు ఎపిఎం బిడబ్ల్యూ సుదాకర్ తెలిపారు. భారతదేశం మొత్తానికి ఒకే యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈయాప్ శిక్షణను జిల్లా టిఒటి హరి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమాన్ని ఏరియా కోర్డినేటర్ శేషారెడ్డి, డిపిఎం సుబ్బారావు సిబ్బందితో సమీక్షించారు. ఈకార్యక్రమానికి సంఘం బంధం ఇఒఏలు, క్లష్టర్ సిసిలు ఆకౌంటెంట్ మండల సమైక్య ఒబి పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు ధరఖాస్తులు

**సైదాపురం మే 2 ప్రభాతవార్త:** రాపూరు, ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని సైదాపురం మండలంలో ఖాళీగాఉన్నఒరుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కార్యకర్త, కొమ్మిపాడు గ్రామంలో అంగన్‌వాడీ వెల్పేర్ పోస్టులకు అర్హత కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని రాపూరు సిడిపిఒ సునంద తెలిపారు. ఈనెల 9 వ తేది సాయి ంరతం లోపుస చివాలయంలో ఆన్‌లైన్ పద్దతిలో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## ఈ నెల 9లోపు ధరఖాస్తు

**వలేటివారిపాలెం మే 2 , ప్రభాతవార్త:** మండలంలోని కొండసముద్రంలోని అంగన్‌వాడీ వర్కర్ మరియు కందుకూరు కోటారెడ్డినగర్‌లోని అంగన్‌వాడీ హెల్పరు పోస్టులకు ఈ నెల 9వ తేదీలోపు అర్హులంతా ధరఖాస్తుచేసుకోవాలని కందుకూరు ఐసీడీఎస్ ప్రాజక్టు అధికారిణి కె.శర్మిష్ట మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వతరగతిపాసై, 35ఏళ్లలోపుగల స్దానికులు అర్హులని ఆమె తెలిపారు. అరు ్లలంతా సంబందిత సచివాయలంలో ఆన్‌లైన్‌లో ధరఖాస్తుచేసుకోవాలని వలేటివారిపాలెం సూపర్‌వైజర్ కె.సునీత తెలిపారు.

## ఎమ్మెల్యేని సత్కరించిన బోగోలు ముస్లిం నేతలు



**బిట్రగుంట, మే1 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని బోగోలు చిన్న మసీదు వీధికి చెందిన ముస్లిం మైనార్టీ నేతలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సత్కరించారు. ముస్లిం వీధిలో గత 30 సంవత్సరాల నుండి ప్రైవేట్, ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న మద్యం షాపు వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహిళలు సైతం ఈ మార్గంలో వెళ్లాలంటే మద్యంప్రియుల ఆగడాలకు భయపడుతున్నారు. ఈ విషయాన్ని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వారు వినతి పత్రం సమర్పించడమే కాకుండా ఆయన వెంటపడి సంబంధిత అధికారులతో సంప్రదించి వత్తిడి తీసుకొచ్చారు. దీంతో ప్రజల వత్తిడి మేరకు శాసన సభ్యుల ఆదేశాలకు తలొగ్గిన ఎక్సైజ్ శాఖ ఈ ప్రాంతంలోని మద్యం షాపుని ఖాళీ చేసి మరో ప్రాంతంలో నెలకొల్పడంతో వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. మసీదు ప్రాంతంలో సంబరాలు చేసుకొని ఎమ్మెల్యేని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్, ఎమ్మెల్యేని వారు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్, మాజీ కోఆప్షన్ సభ్యులు మన్నన్ బాషా, సీనియర్ వైసిపి నాయకుడు తుమ్మల రమణయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు 10వ తేది లోపు ఇకెవైసి చేయించుకోవాలి

**కావలి రూరల్, మే 2 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు ఈ నెల 10వ తేది లోపు ఇకెవైసిని తప్పనిసరిగా చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ కావలి పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య తెలిపారు. ఆధార్‌కార్డుకు లింక్ అయిన ఫోన్ తీసుకొని ట్రెజరీకి వెళ్లాలని తెలిపారు. పెన్షన్లు సక్రమంగా అకౌంట్‌కు జమ కావడానికి, మరికొన్ని అవసరాలకు ఇది ఎంతో అవసరమని తెలిపారు. కావున ఇప్పటి వరకు ఇకెవైసి చేయించుకోని పెన్షనర్లు చేయించుకోవాలని కోరారు. ఏమైనా సందేహాలు వున్నట్లయితే 9985237349కి ఫోన్ నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్

**కావలి రూరల్, మే 2 ప్రభాతవార్త** ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మునీర్‌జాన్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు డిఎ 2.73 శాతం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కొత్త డిఎను ఈ సంవత్సరం 1వ తేది నుండి జీతంతో కలిపి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 2022 జనవరి నుండి జూన్ 2023 సంవత్సరం వరకు ఇవ్వాల్సిన డిఎ బకాయిలను సెప్టెంబరు, డిసెంబరు, మార్చి నెలల్లో మూడు సమాన వాయిదాలలో ఈ ఆర్థిక సంవత్సరంలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కొత్త డిఎతో కలిపి ఉద్యోగులు మొత్తం డిఎ 22.75 శాతం అవుతుందని తెలిపారు. డిఎను మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని విడవలూరు మండలం ఊటుకూరు మెయిన్‌లో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు (ఓసీ), వీటితో పాటు అంగన్‌వాడీ ఆయాలకు సంబంధించి 4 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, బుచ్చిరెడ్డిపాలెం మండల కాళయకాగల్లు అంగన్‌వాడీ ఆయా పోస్టు (ఎస్‌టీ), కోవూరు మండలం వేగూరు పంచాయతీ వసంతపురం (బీసీ-ఏ) , విడవలూరు మండలం రామతీర్థం (ఎస్‌టీ), విడవలూరు వరిణి -1 (ఓసీ), ఖాళీగా ఉన్నాయని, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 9వతేది సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తులను వారి వారి పరిధిలో ఉన్న సచివాలయాల్లో ఆన్‌లైన్ పద్దతిలో దరకాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ కోవూరు ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులకు ఏ కులము నిర్ణయించబడినదో సదరు కులము వారే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## గీతాంజలి ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మంగళవారం సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తమ కళాశాలలోని విద్యార్థులకు కేవలం చదువే కాకుండా వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికి తీయడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా వారు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అదికారి వై. మురళీకృష్ణ, ఆర్టీసీ నెల్లూరు ప్రాంతీయ మేనేజర్ పీవీ శేషయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ కె. సుభాషణం, భాస్కర్, రామ్మూర్తి, తదతరులు ఉన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణంలో శ్రమదానం చేసి విద్యార్థులు, అధ్యాపకులు పూర్తిగా చెత్తను తొలగించారు.

## అంసాఘిక కార్యక్రమాలకు అడ్డాగా కోవూరు



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు రోడ్డులో మేఖాలమ్మ గుడి ప్రాంతంలో సుమారు రెండు లక్షల విలువ గల గడ్డివామిని సోమవారం అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారని, ఈ మేరకు ఆ ప్రాంతాన్ని మంగళవారం సీపీఎం నాయకులు శేషయ్య, బాబు , తదితరుల పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాంత్‌రెడ్డి అనే కౌలు రైతు ఈ ప్రాంతంలో డెయిరీ ఫామ్‌ను ఏరానపటు చేసుకుని రెండు లక్షల విలువ గల గడ్డిని ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈ గడ్డివామిని తగలబెట్టారని, గతంలో కూడా ఇదే ప్రాంతంలో ఇదే రైతుకు సంబంధించిన 20 ఎకరాల గడ్డి వామిని దగ్ధం చేశారన్నారు. కోవూరు చరిత్రలో ఇటువంటి సంఘటనలు ఎప్పుడూ చోటు చేసుకోలేదన్నారు. ఇప్పటికైనా పోలీసులు ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యసాయ కార్మిక సంఘం నేతలు బుజ్జయయ, మల్లికార్జున్‌రెడ్డి, పెద్దన్న, విజయ్‌కుమార్, సురేంద్ర, రమేష్, కాలేషా, కరిముల్లా, మోహన్, తదితరులు ఉన్నారు.

## వాయిదా పడ్డ ఎక్సైజ్ వాహనాల వేలం

**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయ పరిధిలో మంగళవారం నిర్వహించిన వాహనాల వేలం వాయిదా వేయడం జరిగిందని సెబ్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం రెండు మోటార్ సైకిళ్లు, ఒక మినీ ట్రక్ వేలం వేసేందుకు సెబ్ ఉన్నతాధికారులు నిర్ణయించారని, అయితే ఆశించిన మేర ఈ వేలంలో పాల్గొనేందుకు పోటీదారులు రానందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ వేలంపాటను వాయిద వేయడం జరిగిందన్నారు.

## లబ్దిదారుల్లో అవగాహన పెంచేలా చొరవ తీసుకోవాలి



**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా లబ్దిదారుల్లో అవగాహన పెంచాలని కోవూరు ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాజగోపాల్‌తో నిర్మాణాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో అర్హత కలిగిన వారందరికీ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి విలువైన స్థలాలు అందించిందన్నారు. జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తిస్థాయిలో వేగవంతం అయ్యేందుకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు కూడా సహకరించి నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు దోహదపడాలన్నారు.

## ప్రసన్నకుమార్‌రెడ్డి చొరవ స్ఫూర్తిదాయకం



కోవూరు, మే 2 ప్రభాతవార్త : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాకుండా నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ మాజీ మంత్రి , కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ట్రస్టు ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నల్లపరెడ్డి శ్రీనివసులురెడ్డి ట్రస్టు ద్వారా కోవూరు నియోజకవర్గంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల కోవూరు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన సందర్భంగా మహిళల వార్డులో ఎంత వేడిమికి వారు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని స్వయంగా గమనించి ట్రస్టు ద్వారా 1.50 లక్షల వ్యయంతో 3 ఏసీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి ఘననీయంగా జరిగిందన్నారు. కోవూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి ప్రావీణ్యం గల వైద్యులు ఉండడం వలన ప్రతిరోజూ వందల సంఖ్యలో రోగులు ఆస్పత్రిలో సేవలు పొందుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఈ ఆసుపత్రికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేలా ఇప్పటికే ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేత ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధా కృష్ణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎస్. నరసింహులురెడ్డి, మండల ప్రచార విభాగం అధ్యక్షులు అనూప్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు టి. భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, పార్టీ నేతలు అమర్, సురేష్, మస్తాన్, సుబ్బారెడ్డి, మునెయ్య, శివకుమార్‌రెడ్డి, సాయి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టరన విజేత, ఆస్పత్రి వైద్యులు ఉన్నారు.

## చిట్టిబాబు మృతదేహానికి నివాళులర్పిస్తున్న అబ్దుల్‌అజీజ్



**నెల్లూరు మే 2, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 36వ డివిజను బ్రహ్మానంద పురంలోని చిట్టిబాబు నివాసంలో చిట్టిబాబు మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్. అబ్దుల్‌అజీజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అబ్దుల్‌అజీజ్‌తోపాటు సాబిర్‌ఖాన్, రమేష్‌చౌదరి, రవికుమార్ తది తరులు ఉన్నారు.

## పెరుమాళ్ళపాడులో మురికినీరే తాగునీరు



**సైదాపురం మే 2 ప్రభాతవార్త** మండలంలోని పెరుమాళ్ళపాడు గ్రామంలో పాత చెరువు దగ్గర వున్న సురక్షిత మంచినీటి పథకం బావిలో త్రాగునీరు పాచిపట్టి దుర్గంధం వెద జల్లుతుంది. దీంతో ఆమురికి నీరే త్రాగునీరు కావడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. ఈగ్రామంలో సుమారు 236 ఇండ్లు, 9 వందల మంది జనాభా ఉన్నారు. అ యితే వారికి త్రాగునీరు ఎద్దడి తీర్చేందుకు సు రక్షిత మంచినీటి పథకం బావిని అధికారులు ఏర్పాటు చేశారు. ఈబావిలోని నీరును మోటార్ల ద్వారా ట్యాంకులకు పంపించి కుళాయిలతో నీరును సర ఫరా అందిస్తున్నారు. అయితే కొన్ని సంవత్సరాలుగా బావిలో ఉన్న నీరును తొలగించి శుభ్రం చేయకపోవడంతో ఈబావిలో కప్పలు, పాములు, విషపురుగులతో పాచిపట్టి దుర్గంధం స్థితిలో ఉంటు నీరు వాసనవస్తుండడంతో గ్రామస్తులు ఎక్కడ రోగాలు వస్తాయోనని భయాందోళనకు గురౌతున్నారు. ఆ గ్రామంలో మినరల్ ప్లాంట్ లేనందున కొంతమంది బయట ప్రాంతాలనుండి ఫిల్టర్ వాటర్ తెచ్చుకొని త్రాగుతు న్నా రు. కాని ఆప్రాంతంలోని గిరిజన కుటుంబాలు ఈ మురికి నీరే త్రాగుతున్నారని దీంతో అనారోగ్యాలకు గురౌతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మండల అధికారులకు పాలకులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా కనీసం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మంచినీటి పథకం బావిలో ఉన్న మురికి నీరును తొలగించి శుభ్రం చేసి అనారోగ్యాలకు గురి కాకుండా చూడాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

## టిడిపి బలోపేతానికి కృషి



**ఉదయగిరి మే 2 ప్రభాతవార్త** ఉదయగిరిలోని చెంచలబాబుయాదవ్ అతిథి గృహంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్ విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు నియోజకర్గంలోని 8 మండలాల పరిధిలోఉన్న నాయకులందర్ని ఒకే తాటిపై తీసుకొని వచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకర్గంలోని ప్రతి ఒక్కరి ని కలుపుకొని రాబోయే ఎన్నికలలో సన్నద్ధమౌతున్నామని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న నాయకులకు కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత నిచ్చి అన్ని విధాలు అండగా ఉంటామని తెలిపారు. ఉదయగిరిలో వైసిపి పరిస్థితి ఎమ్మెల్యేగాని, ఇన్‌చార్జి లేక దిశలేని నౌకగా వైసిపి పార్టీ ప్రయాణం చేస్తుందని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి సి రమణయ్య, సుమన్, అంబటి మస్తాన్, మండల కన్వీనర్ బయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**వింజమూరు, మే2ప్రభాతవార్త:** వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ పద్మజాకుమారి తెలిపారు. ప్రాజెక్ట్‌పరిధిలోని వింజమూరు మండలం ఆరవీటికిస్తీపురం ఒసి, కలిగిరి మండలం వీర్నకల్లు ఒసి, జలదంకి మండలం చౌడవరం మెయిన్ ఒసి, గుమ్మళ్ళపాళెం బిసి - బి , ఆదిరెడ్డిపాళెం మెయిన్ ఒసి, కొండాపురం హెచ్ డబ్ల్యు ఎస్సీ మొత్తం 6పోస్టులు ఖాళీలున్నాయన్నారు. అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని, 10వతరగతి పాసై, 2022 నాటికి 21సంవత్సరాలు నిండి 35సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు , ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్‌లో 21నుండి35సంవత్సరాల వయసు కలిగినవారు లేనిచో 18సంవత్సరాలు నిండినవారు , 10వ తరగతి లేనిచో 8వ తరగతి పాసైన వారు కూడా అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునేవారు వివాహం అయి ఉండాలన్నారు .ప్రభుత్వ నియమనిబంధనల మేరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు.

## మొక్కులు తీర్చుకున్న కొండపల్లి కుటుంబ సభ్యులు



**వింజమూరు, మే2ప్రభాతవార్త:** వింజమూరు మండలం రావిపాడులో రామాలయానికి స్థానిక సర్పంచ్ కొండపల్లి లక్ష్మమ్మ -మాలకొండయ్యల కుమారుడు , పిఏసిఎస్ డైరెక్టర్ కొండపల్లి రమేష్ నాయుడు సోదరుడు కొండపల్లి సురేష్ -అరుణ దంపతులు వారికున్న రామభక్తిని చాటుకున్నారు . రావిపాడులో వేంచేసియున్న సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవాల సందర్భంగా గజవాహనాన్ని కొండపల్లి సురేష్-అరుణ దంపతులు సుమారు లక్ష రూపాయల విలువ చేసే గజ వాహనాన్ని మంగళవారం అందజేశారు. ఉత్సవాలకు వినియోగిస్తున్న వాహనాలను భద్రపరిచేందుకు 6లక్షల రూపాయల వ్యయంతో వాహనశాలను నిర్మించారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ దేవుని ఆశీస్సులతో తమ కుటుంబ సభ్యులు గ్రామానికి, దేవాలయానికి తమవంతు సహాయ సహకారాలు అంది స్తామన్నారు. గ్రామంలో ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నామని, ఉత్సవాలకు ఇతర ప్రాం తాలకు జీవనోపాదికి వెళ్ళిన వారంతా గ్రామానికి వస్తారని, వారందరి సహకారంతో ఉత్సవాలను విజ యవంతంగా నిర్వహిస్తామన్నారు.

## సచివాలయం తనిఖీ



**అనంతసాగరం, మే2ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధన్‌రావ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. సిబ్బంది యూనిఫారం, సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. వాలంటీర్లు వారంలో మూడు రోజులు హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా వుంటా



**కావలి రూరల్, మే 2 ప్రభాతవార్త** పేద ప్రజలకు, గిరిజనులకు ఎల్లవేళలా అండగా వుండి వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘాల జెఎసి ఛైర్మన్ దేవరకొండ సుధీర్‌బాబు తెలిపారు. కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని గిరిజన జెఎసి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గిరిజన సంఘాల జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన రాష్ట్ర గిరిజన సంఘాల జెఎసి ఛైర్మన్ దేవరకొండ సుధీర్‌బాబు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ సుధీర్‌బాబును దుశ్శాలువ, భారీ గజమాలతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా పాలకీర్తి రవి మాట్లాడుతూ దేవరకొండ సుధీర్‌బాబు గిరిజన సంఘాల రాష్ట్ర ఛైర్మన్‌గా ఎన్నిక కావడం సంతోషంగా వుందన్నారు. నెల్లూరు జిల్లాలోని గిరిజనుల, వెనుకబడిన వర్గాల పేద విద్యార్థుల చదువు కోసం ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల దావీద్ మాట్లాడుతూ సుధీర్‌బాబు ఎన్నిక కావడం ఆనందంగా వుందని ఆయన వెన్నంటి వుండి గిరిజనుల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతామన్నారు. గిరిజన సంఘాల రాష్ట్ర జెఎసి ఛైర్మన్ దేవరకొండ సుధీర్‌బాబు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పేద, బడుగు, బలహీనవర్గాల, పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా వుండి ఏ సహాయం కోసం వచ్చినా నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టినందుకు గిరిజనులకు అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల జాయింట్ సెక్రటరీ దేరా సుధాకర్, జిల్లా అధ్యక్షులు కట్టా అశోక్, రాష్ట్ర యువత అధ్యక్షులు మేలింగి పోలు, జిల్లా బిసి అధ్యక్షులు వావిల్లా బాలాజీ, కావలి మహేష్, రాష్ట్ర, జిల్లా గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, దేవరకొండ సుధీర్‌బాబు అభిమానులు పాల్గొన్నారు.

## అన్ అకాడమీ శిక్షణతో జెఈఈ అడ్వాన్స్‌డ్‌కు 14వేలమంది విద్యార్థులు

**నెల్లూరు, మే2 ప్రభాతవార్త-విద్య** దేశంలో పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ వేగంగా అభవృద్ధి చెందుతూ విస్ద రిస్తున్న తమ సంస్థ ద్వారా శిక్షణ తీసుకోవటంతో 14వేలమంది విద్యార్థులు జెయిఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక కావటం జరిగందని అక్ అకాడమీ చైర్మన్ పేరొ ్కన్నారు. మంగళవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అత్యంత కఠినమైన పరీక్షలు అనగానే ముందుగా గుర్తుకువచ్చేది జేఈఈ, నీట్, లాంటివని, ఇప్పుడు తాము అందిస్తున్న అధ్యాదునిక శిక్షణతో జెఈఈ, నీట్ లలో తమ విద్యార్థులు ఉతీర్ణతను సులభంగా సాధించటం జరిగిందన్నారు. ప్రస్తుత ఫలితాలే ఇందుకు ప్రత్యక్ష్య నిదర్శనమన్నారు. ప్రస్తుం ఆల్ లైన్‌కోచింగ్ ఫ్లాట్‌పాం లలో తమ సంస్థ వేగంగా విస్తరిస్తుందన్నారు. తమ ద్వారా శిక్షణ తీసుకున్న 14000వేలమంది అడ్వాన్స్‌కు అర్హత సాధించారని, 99శాతానికిపైగా 1450మంది సాధించారన్నారు. అలాగే 99.9 శానికిపైగా పర్సంటైల్స్‌ను 120మంది విదా ్యర్థులు సాధించారని తెలిపారు. ప్రస్తుత జెఈఈ ఫలితాల్లో టాప్ ర్యాంకులు సాధించిన 10మందిలో 5మంది తమ విద్యార్థులే ఉన్నారన్నారు. పియూష్ మహేశ్వరి, బ్రిజేష్ జిందాల్, మహ్మద్ కాషిప్‌వంటి ఏంతో మంది ప్రముఖలు తమ విద్యార్థులే అని చెప్పుకునేందుకు గర్వంగా ఉందన్నారు. అలాగే దేశంలోని అన్నీ నగరాలతోపాటూ నెల్లూరు నగరంలో కూడా నూతన సెంటర్‌ను ఏర్పాటుచేయనున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌స్థాయి సమీక్షా సమావేశం




కందుకూరు, మే2, ప్రభాతవార్త కందుకూరు ఉపజిల్లా వైద్యాధికారిని డాక్టర్ ప్రియంవద ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలోడివిజన్‌స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆధ్యక్షతన ఈ సమీక్ష సమావేశం ప్రారంభించడం అయినది. ఈ సందర్భంగా మాతాశిశుసంరక్షణ, అనీమియా ముక్తభారత్ కార్యక్రమం, వ్యాధి నిరోదకటీకాలు, ఆసంక్రమిత వ్యాధుల సర్వే, ఆయుష్మాన్‌భారత్‌లో భాగంగా హెల్త్ కార్డుల ఐడి నెంబర్లు వివరాలు, అన్ని జాతీయ కార్యక్రమాలు పనితీరుపై సమీక్షించారు. ముఖ్యంగా రికగ్నేషన్ సిస్టంలో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరు వేయాలని సక్రమంగా హాజరువేయని వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. హెల్త్‌సెంటర్లు, సచివాలయ పరిధిలోని అన్ని జాతీయ కార్యక్రమాల్లో ప్రజలకు సేవలు అందించి వందశాతం యాప్‌లో సర్వీసులను ఆన్లైన్లో నమోదు చేసేటట్లు వైద్యాధికారుల ద్వారా సంబంధిత పీహెచ్సీ సూపర్వైజర్లను బాధ్యత తీసుకోవాలన్నారు. డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ప్రతి బిడ్డకుసకాలంలో సకాలంలో వ్యాధి నిరోదక టీకాలు వేయాలని, తప్పనిసరిగా ఎమ్‌సిపి కార్డుల్లో వివరాలు పూర్తిచేసిఅలాగే ఆర్‌సిహెచ్ పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం అధికారులు, కందుకూరుమండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కేపీ స్వాతి, డివిజన్ పరిధిలో గల వైద్యాధికారులు అర్బన్ వైద్యాధికారులు పిహెచ్సి సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

